# మునగ తోటల నిర్వహణపై రైతులకు కీలక సూచనలు

▪ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 25, ప్రజా జ్యోతి:** జిల్లాలో నవంబర్–డిసెంబర్ నెలల్లో నాటిన మునగ తోటలు ప్రస్తుతం పూత , కాయల దశలో ఉంటాయని ఈ దశలో సరైన పర్యవేక్షణ లేకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఎక్కువగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రైతులకు సూచించారు. పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉండేందుకు రైతులు తీసుకోవలసిన చర్యలపై బుధవారం వ్యవసాయ శాఖ నిపుణులతో కలిసి కలెక్టర్ చర్చించి

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 26 | జూన్ | 2025 ◆ పేజీలు : 6





ఆరడుగుల బుల్లెట్. అభివృద్ధిలో రాకెట్. అఖిల భారత విజ్ఞాన ఖని. తెలుగు కవి.అడవి బిడ్డలకు అండదండ.మన్యమంతా రేలా జెండా. ఆయనే యువ ఐఏఎస్ ఆఫీసర్ 'గిరిజన బాంధవుడు' బి.రాహుల్. సక్సెస్ కు కేరాఫ్. భద్రాచలం ఐటిడిఎ పిఓగా ఏడాది కాలంలోనే అద్భుతాలు సృష్టించి...మరో 'అల్లూరి'గా గిరిజనులకు అండగా నిలిచారు . భద్రాచలం ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పిఓ రాహుల్ పాలన పై ప్రజాజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం ...

# నేను సైతం...

## మన్నెంలో 'రాహుల్ రేలా'



6 లో..

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

- అడవి బిడ్డలకు కొండంత అండ
- గిరిజన ప్రగతికి కీలక అడుగులు
- పదునైన ప్రణాళికలతో ఫలితాలు
- ఏడాది పాలనలోనే యువ ఐఏఎస్ మార్క్
- రాహుల్ రాకతో ఐటీడీఏ అభివృద్ధి ఉరకలు

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్..!

# మోటార్ వెహికల్ అధికారి మెరుపు దాడులు!


ప్రజాజ్యోతి

ఫిట్ లెస్...!

▪ ఫిట్ లెస్ లేని కలశాల బస్సులు సీజ్

**ఇల్లందు, జూన్ 25, ప్రజాజ్యోతి:** "ఫిట్ లెస్" అనే కథనం ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు దాడులు చేపట్టారు. మోటార్ వెహికల్ అధికారులు బుధవారం ఇల్లందులో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఫిట్ నెస్ లేని ఇల్లందు శ్రీ చైతన్య కళాశాలకు చెందిన 3 బస్సులను అధికారిని సీజ్ చేశారు. కొత్తగూడెం కార్యాలయంలో బస్సులకు సంబందించిన జరిమానా, ఫిట్ నెస్ క్లియరేన్స్ వచ్చాకే బస్సులను విద్యార్థుల తరలించేందుకు వినియోగించాలని సూచించారు. క్లియరేన్స్ లేకుండా బస్సులు రోడ్లపై సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...

## ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, జూన్ 25 (ప్రజాజ్యోతి):** యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణకై అవగాహనా వారోత్సవాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో వేపలగడ్డ నందు గల ధన్వంతరీ ఫార్మసీ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

మిగతా 2 లో...



## మునగ తోటల నిర్వహణపై రైతులకు కీలక సూచనలు

(మొదటి పేజీ తరువాయి...)
రైతులకు పలు కీలక సూచనలు చేశారు, ఇందులో భాగంగా ముఖ్యంగా

**నీటి నిల్వ నివారణ**

వర్షాకాలంలో తోటల్లో నీరు నిలవకుండా చూడాలని , నిల్వ ఉంటే మొక్కల వేర్లు కుళ్ళిపోవడం, తెగుళ్లు వ్యాపించడం జరుగుతుంది కాబట్టి నిల్వకుండా చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు, దానికిగాను ఉపాధి హామీ పథకం కింద 12x12 మీటర్ల నీటి కుంటలు తవ్వించు కోవాలని, లేకపోతే రైతులు స్వయంగా చిన్న గుంటలు (3x3 మీటర్లు) తవ్వి నీరు పారేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, అదేవిధంగా తేమ నిర్వహణ వర్షాల మధ్య ఎండలు పడటం వల్ల తోటలో తేమ లోపించే అవకాశం ఉందని ,కాయల దశలో తేమను నిలుపుకోవడం అత్యవసరమన్నారు ,తేమ/ నీరు సరైన స్థాయిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు,

**ఎరువుల వినియోగం:**

పుష్పోత్పత్తి , కాయల అభివృద్ధి దశలో మొక్కలకు పశువుల ఎరువు (5–10 కేజీలు), యూరియా (100 గ్రా), పొటాష్ (50 గ్రా) ఇవ్వాలని, లేదా డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులు 19:19:19 లేదా 13:0:45 వారానికి ఒకసారి ఇవ్వాలని సూచించారు.

**కలుపు నివారణ:**

పోషకాలు కలుపులకు పోకుండా, ప్రతి వారం తోట పరిశీలించి కలుపును తొలగించాలన్నారు.

**పురుగు నియంత్రణ:**

ఆకులను తినే గొంగళి పురుగుల నియంత్రణకు ( 15 రోజులకు ఒకసారి ) వేప కషాయం పిచికారి చేయాలని, అవసరమైతే నిపుణుల సూచనల మేరకు ప్రోక్లెన్ డిలిగేట్ కార్బన్ లాంటివి వినియోగించాలన్నారు, తెగుళ్ల నివారణ: ఆకుమచ్చ తెగుళ్ల నియంత్రణకు వేప నూనె 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని, లేదా కార్బన్ డయా జిమ్ , మాన్కో జబ్ లాంటి మందులు నిపుణుల సలహాతో వాడాలని సూచించారు .రైతులు ఈ సూచనలు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు మరిన్ని వివరాల కోసం మండల వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చు అని తెలిపారు.ప్రతి మండల వ్యవసాయ అధికార(ఏవో) విస్తరణ అధికారి ( ఏ ఈ ఓ) గ్రామస్థాయిలో ఈ సూచనలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సందేహాల నివృత్తికి అధికారుల అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్..!

- -మోటార్ వెహికల్ అధికారి మెరుపు దాడులు!
- -ఫిట్ లెస్ లేని కలశాల బస్సులు సీజ్





**ఇల్లందు, జూన్ 25, ప్రజాజ్యోతి:** "ఫిట్ లెస్" అనే కథనం ప్రజాజ్యోతి దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు దాడులు చేపట్టారు. మోటార్ వెహికల్ అధికారులు బుధవారం ఇల్లందులో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఫిట్ నెస్ లేని ఇల్లందు శ్రీ చైతన్య కళాశాలకు చెందిన 3 బస్సులను అధికారిని సీజ్ చేశారు. కొత్తగూడెం కార్యాలయంలో బస్సులకు సంబందించిన జరిమానా, ఫిట్ నెస్ క్లియరేన్స్ వచ్చాకే బస్సులను విద్యార్థుల తరలించేందుకు వినియోగించాలని సూచించారు. క్లియరేన్స్ లేకుండా బస్సులు రోడ్లపై సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి... ఎస్పీ రోహిత్ రాజు





(మొదటి పేజీ తరువాయి...)
ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. విద్యార్థులదృష్టి తమ భవిష్యత్తు, జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు, యువత ఆకర్షితులు కావద్దని సూచించారు.గంజాయి, మాదక ద్రవ్యాల వాలన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని తెలిపారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థుల లతోపాటు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, సుజాత నగర్ ఎస్సై రమాదేవి, కళాశాల చైర్మన్ అరికెల భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ఆధ్వర్యంలో అందుబాటులోకి ప్రత్యేక రైళ్లు

- టూరిజం ఐ ఆర్ సి టి సి జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్




**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 25, ప్రజా జ్యోతి :** తీర్థ యాత్రలకు వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 05 వ తేదీ నుండి జూలై 13 వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ బుధవారం తెలిపారు, ఈ సందర్భంగా ఆయన యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.ప్యాకేజీ వివరాలు (ఐదు జ్యోతిర్లింగ యాత్ర లో భాగంగా (ఎస్ సి జెడ్ బి జి 43) ఉజ్జయిని (మహాకాళేశ్వర్ – ఓంకారేశ్వర్) – త్రయంబకేశ్వర్ – భీమశంకర్ – ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు అన్నారు, ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంటుందని దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుందని తెలిపారు, ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్ ,నాందేడ్ ముద్ఖడ్ , పూర్ణ మీదుగా వెళ్తుందన్నారు, సౌకర్యాల లో భాగంగా రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం ,రాత్రి భోజనం), వాటర్ బాటిల్ , టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అదేవిధంగా రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితంగా ఉంటుందన్నారు, ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారని ,ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినేటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు ఏర్పాటు చేస్తారని, కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ తో పాటు రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలిపారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281495843, 9281030750,9281030749 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రధించాలని తేలిపారు.

## విద్యుత్ షాక్ తో తండ్రి, కొడుకులు మృతి

- తీవ్ర గాయాలైన తల్లి







**ఇల్లందు, జూన్ 25, ప్రజాజ్యోతి:** మండలంలోని మర్రిగూడెం పంచాయతీ ఎల్లాపురం గ్రామంలో బుధవా రం తెల్లవారుజామున విద్యుత్ షాక్ తో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కుమారుడు మృతి చెందగా తల్లికి తీవ్ర గాయాలు అయ్యాయి. మర్రిగూడెం పంచాయతీ ఎల్లాపురం గ్రామంలో ఎర్రమ్మ తెల్లవారుజామున కాలకృత్యాలు తీర్చుకునే సమయంలో బట్టలు వేసుకునే దండం ముట్టుకుంది. కానీ అప్పటికే దానికి దగ్గరలో తెగివున్న విద్యుత్ సర్వీసు వైరు తగిలి విద్యుత్ సరఫరా అవుతుండడంతో ఆమెకు విద్యుత్ షాక్ తగిలింది. ఆమెను కాపాడేందుకు భర్త ఏనుగు నరసయ్య (55) పట్టుకోవడంతో అతనికి కూడా విద్యుత్ షాక్ తగలడంతో వీరి కేకలు విన్న చిన్న కుమారుడు ప్రవీణ్ (30) వారిని కాపాడే ప్రయత్నం చేయడంతో తండ్రి, కొడుకులు తీవ్ర విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఎర్రమ్మకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా వ్యవసాయమే వీరి కుటుంబానికి జీవనా ధారం. ప్రవీణ్ కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న కొమరారం ఎస్సై నాగుల్ మీరా ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేస్తున్నారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దింతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### పెనం మీద నుంచి పొయ్యిలోకి ...

# కార్పొరేషన్ ఏర్పాటుతో సందిగ్ధంలో పాల్వంచ ప్రగతి

**ఉనికి కాపాడుకునేందుకు ప్రముఖులతో ఫోరం ఏర్పాటు**




**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 25, ప్రజా జ్యోతి:** ఇప్పటికే ఒక్కొక్కటిగా తరలిపోతున్న పరిశ్రమలు, కార్యాలయాలతో ,,,,, తలడిల్లుతున్న పాల్వంచ పరిస్థితి తాజాగా కార్పొరేషన్ ఏర్పాటుతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అయింది, కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ ప్రగతి మరింత మందగిస్తుందని పట్టణానికి చెందిన పలువురు పుర ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, పాల్వంచ మున్సి పాలిటీ గా ఉన్న పాల్వంచను కొత్తగూ డెంలో కలిపి కొత్తగూడెం కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడం, రెండు పట్టణాల కు మధ్య భౌగోళికం గా కలవకపోవ డం, 25 సంవత్సరాలుగా పాల్వంచను వేధిస్తున్న ఏజెన్సీ వివాదం పరిష్కారం కాకపోవడం, పాల్వంచ మున్సిపల్ ఇతర ఆదాయాలు కొత్తగూడెం కన్నా అధికంగా ఉండటం తదితర కారణాలు కార్పొరేషన్ ఏర్పాటు పాల్వంచ పట్టణానికి లాభం చేకూర్చకపోగా నష్టం జరిగే ప్రమాదం లేకపోలేదని పట్టణానికి చెందిన పలువురు ప్రము ఖులు వాదిస్తుండడం, అక్కడక్కడ చర్చించుకోవడం కనిపిస్తుంది, దీనికి తోడు పాల్వంచను కొత్తగూడెం కార్పొ రేషన్ గా ఏర్పాటు చేయడంతో పాల్వం చ పేరు పూర్తిగా కనుమరుగు అవు తుందని పట్టణానికి చెందిన కొంత మంది పుర ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ గానే కొనసాగితే పాల్వంచ కు భవిష్యత్తు ఉండదని, 100 ఏళ్ల చరిత్ర కలిగిన పట్టణం ఉనికి అస్తిత్వం కోల్పోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, దీంతో పాల్వంచకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు, ఉనికి, అస్తిత్వం కాపాడాలని ఉద్దేశంతో పుర ప్రముఖులందరూ కలిసి రాజకీయ, కుల వ్యాపార వర్గాలకు అతీతంగా ఫోరం ఫర్ బెటర్ పాల్వం చ అనే వేదికను ఏర్పాటు చేశారు, వీలైతే కార్పొరేషన్ ఏర్పాటు రద్దు చేయాలని, అది వీలుకాని పక్షంలో కార్పొరేషన్ పేరు పాల్వంచ, కొత్తగూ డెం కార్పొరేషన్ గా నామకరణం చే యాలని, పాల్వంచలో మూసిన కేటీపీ ఎస్ పాత ప్లాంట్ కర్మాగారం స్థానం లో నూతన కర్మాగారం ఏర్పాటు చేయాలని, అదే విధంగా మూతబడిన స్పాంజ్ కర్మాగారంలో తిరిగి ఉత్పత్తి ప్రారంభించాలని, పాల్వంచ నుంచి తరలిపోయిన రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ కార్యాలయాన్ని మళ్లీ తిరిగి పాల్వం చలో ఏర్పాటు చేయాలని ఫోరం తరపు న పోరాటాన్ని ప్రారంభించారు, ఇప్ప టికే పలు దఫాలు గా ఫోరం సమా వేశమై పాల్వంచ పూర్వ వైభవా నికి కీలక తీర్మానాలు చేయడం కూడా జరి గింది, ఈ ఫోరం పోరాటానికి పట్టణం లోని అన్ని వర్గాల తోడ్పాటు తోడైతే పాల్వంచ కోల్పోయినవి తిరిగి సాధించుకోవడం పెద్ద కష్టం ఏమి కాదని పట్టణానికి చెందిన పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న-విద్యా చందన



**పాల్వంచ(రూరల్), జూన్ 25,ప్రజా జ్యోతి :** జగన్నాధపురం గ్రామపంచాయతీ,పెద్దమ్మతల్లి గుడి వద్ద నిర్మిస్తున్న కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ (సి స్ సి) పనిని డిఆర్డిఓ అదనపు కలెక్టర్ (ల్ బి) విద్యా చందన పరిశీలించడం జరిగింది. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా నిర్మిస్తున్న సిఎస్సి సెంటర్ ను 15 రోజులలో పూర్తి చేయాలని గుడికి వచ్చే భక్తులకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి చైర్మన్ నాగేశ్వర రావు,ఎస్బిఎం కన్సల్టెంట్ రేవతి,ఏపీవో పోరండ్ల రంగా,క్షేత్ర సాంకేతిక సహాయకులు శ్రీను,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొలువు ఇక్కడ నెలవు ఎక్కడో స్థానికంగా ఉండని ఉపాధ్యాయులు

- **రాకపోకలలో సమయం వృధా. ఉన్నత అధికారుల పర్యవేక్షణ శూన్యం**

**గుండాల, 25ప్రజా జ్యోతి:** పాఠశాలలు ప్రారంభమై పక్షం రోజులు గడుస్తున్న అనేకమంది ఉపాధ్యాయులు స్థానికంగా ఉండకపోవడం విచారకరం మండలంలోని జిల్లా పరిషత్ తో పాటు ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో 33 ఉండగా సుమారు 60 మంది ఉపాధ్యాయులు మండలంలో పనిచేస్తున్నారు మండలంలో పనిచేస్తున్న ఎక్కువ మంది ఉపాధ్యాయులు స్థానికంగా నివాస ఉండకపోవడంతో విద్యార్థుల చదువులు అంతంత మాత్రంగానే ఉన్నాయని చెప్పవచ్చు మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఖమ్మం కొత్తగూడెం లాంటి పట్టణాలలో నెల ఉంటూ మండలానికి రాకపోకలు సాగిస్తున్నారు పాఠశాలల ప్రారంభ సమయం తర్వాత రావడం ముగింపు సమయానికి అన్న ముందుగానే వెళ్లడం నిత్యం జరుగుతూనే ఉంది పాఠశాలలు 9 గంటలకు ప్రారంభమైనప్పటికీ పది తర్వాత రావడం పాఠశాల ముగింపు నాలుగు గంటలకు ఉండగా మూడు గంటలకన్నా ముందుగానే బయలుదేరి వెళ్లడం సర్వసాధారణంగా మారింది పాఠశాలలో విద్యార్థులతో గడిపే సమయం కన్నా రాకపోకలలో జర్నీ చేయడం ఎక్కువగా ఉంటుంది నెలవుంటున్న దగ్గర్నుండి పాఠశాలకు రావడానికి పోవడానికి 7 నుండి 8 గంటల సమయాన్ని వెచ్చించి గడపాల్సి వస్తుంది పాఠశాలలు ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు విద్యతోపాటు ఆటలో పాటలు నేర్పాల్సి ఉండగా జర్నీ సమయంలో అలసిపోయిన ఉపాధ్యాయుడు పూర్తిస్థాయిలో బోధించలేకపోతున్నాడనే చెప్పవచ్చు నిత్యం జర్నీ చేసి విద్యార్థులకు బోధన అందించడం అంటే ఇబ్బంది అని విద్యార్థి సంఘాలు అంటుండగా పాఠశాలలో ఉపాధ్యాయులు మాత్రం రాలేదన్నట్టుగా వచ్చి పోతున్నారని అంటున్నారు స్థానికంగా ఉండి విద్యార్థులకు బోధనా అందించి విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సింది పోయి కొలువిక్కడ నెలవెక్కడు అన్నట్టుగా ఉంది మండలంలోని ఉపాధ్యాయుల పరిస్థితి దీంతో ప్రభుత్వ పాఠశాల కన్నా ప్రవేట్ పాఠశాల మిన్న అన్నట్టు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రైవేట్ వైపు మొగ్గు చూపిస్తున్నారు జిల్లా మండల విద్యాశాఖ అధికారులు స్పందించి నిత్యం పాఠశాలలపై పర్యవేక్షణ చేసినట్లయితే పాఠశాల పనితీరు మెరుగుపడి విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ & పీజీ కాలేజీని సందర్శించిన:కలెక్టర్ జితేష్ వి పాటేల్



**పాల్వంచ మండలం,లక్ష్మీదేవి పల్లి(స్):** గ్రామపంచాయతీ లోని ప్రభుత్వ డిగ్రీ & పీజీ కాలేజీను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ సందర్శించారు. కళాశాల ముందు మురుగు నీరు ఆగుతుండటం గురించి పరిశీలించడం జరిగింది. మురుగు నీరు ఆగకుండా ఎక్కడికక్కడ ఇంకుడు కుంటల నిర్మాణం చేపట్టి చుట్టూ యూకలిప్టస్, వెదురు మొక్కలు నాటాలని సూచించారు.మున్సిపాలిటీ పరిధి నుండి నీరు రాకుండా ఇండ్లలో కూడా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ప్రిన్సిపల్,ఏపీవో పోరండ్ల రంగా,ఏఈ శ్రీనివాస్,సాంకేతిక సహాయకులు శ్రీను,కళాశాల లెక్చరర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**ఇల్లందు, జూన్ 25, ప్రజాజ్యోతి:** మండలంలోని బోటి తండా గ్రామానికి చెందిన వీరన్నకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు సీయం రిలీఫ్ ఫండ్ రూ. 50వేల చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా లేని వారు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ హాస్పిటల్ లలో చికిత్స చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నూరి కృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరదముంపు బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి – మచ్చ**



**చర్ల, జూన్ 25, ప్రజాజ్యోతి:** గోదావరి వరద ముంపు బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం చర్ల మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలు వచ్చినప్పుడు మాత్రమే ముంపు బాధితుల గురించి ప్రభుత్వం మాట్లాడుతుందని తర్వాత ముంపు బాధితుల గురించి పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, ధరలు తగ్గించాలని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆపరేషన్ కగార్ ను ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ జూలై 1,2 తేదీలలో మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు సత్యనారాయణపురంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న సమస్యలపై సమరశీల పోరాటాలు ఉద్ధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పొడుపుగంటి సమ్మక్క, దొడ్డి హరినాగవర్మ, తాటి నాగమణి, పామర్ బాలాజీ, షారోని తదితరులు పాల్గొన్నారు.

## కే టి పి ఎస్ 7 వ దశలో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

- **800 మేకపాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం**



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 25, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేటీపీఎస్ 7 వ దశ కర్మాగారంలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన కేటీపీఎస్7 వ దశ కర్మాగారంలో వార్షిక మరమ్మతు ల నిమిత్తం విద్యుత్ ఉత్పత్తిన కేటీపీఎస్ ఏడోదశ చీఫ్ ఇంజనీర్ యూనిట్ను నిలిపివేశారు, ఈ కారణంగా 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది, ఈ కర్మాగారంలో వార్షిక మరమ్మతు పనులు 20 రోజులపాటు జరుగుతాయని 7 వ దశ చీఫ్ ఇంజనీర్ కే శ్రీనివాస్ బాబు తెలిపారు, వార్షిక మరమ్మతులు అనంతరం విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి గ్రేడ్ కు అనుసంధానం చేయనున్నట్లు సి ఈ తెలిపారు

## ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యం:పరిమి శ్రీనివాస రావు



**భద్రాచలం,జూన్25,ప్రజాజ్యోతి:** ఇచ్చిన మాటప్రకారం రైతు భరోసా నిధు లను 9 రోజుల్లో రైతుల అకౌంట్లలో జమ చేయడం హర్షించదగ్గ విషయం అని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి. శ్రీనివాస రావు అన్నారు .. ఈ సందర్భంగా పరిమి. శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చే సిందని అన్నారు.. రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని,మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షిం చారు.. ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని,కానీ ఇవేమీ కనపడని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.. ఇప్పటికైనా మా ప్రభు త్వం రైతులకు చేస్తున్న మంచిని గ్రహించి దురుద్దేశం తో చేసే విమర్శలు మానుకోవాలని రైతులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు రావాలని హిత ము పలికారు..రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్య మని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో మంత్రులు అందరూ కలిసి పనిచేస్తున్నారన్నారు.. రైతుల సంక్షే మం పట్ల మా ప్రభుత్వ ఎప్పుడు ముందుంటుం దని , గతంలో ఎప్పుడు లేని విధంగా రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం తొమ్మిది రోజుల్లోనే పూర్తి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఇల్లందు ఎస్ హెచ్ఓ సస్పెండ్

- **ఉత్తర్వులు జారీ చేసిన మల్టీ జోన్-1 ఐజీ**



**ఇల్లందు, జూన్ 25, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఎస్ హెచ్ ఓ గా పని చేస్తున్న బత్తుల సత్యనారాయణ ను మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సస్పెం డ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. భార్య భర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లిదండ్రుల తో ఎస్ హెచ్ ఓ దురుసుగా ప్రవర్తిం చి వారి హక్కులకు భంగం కలిగించినందుకు గాను సస్పెండ్ చేయడం జరిగింది. పోలీసు అధికారులు, సిబ్బంది ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తిస్తే శాఖా పరమైన విచారణ జరిపి క్రమశిక్షణా చర్యలు తప్పవని తెలిపారు.

## 7.370 కిలోల గంజాయి పట్టివేత

- **అదుపులో ముగ్గురు నిందితులు**



**భద్రాచలం, జూన్ 25(ప్రజాజ్యోతి):** ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రూట్ వాచ్ లో భాగంగా భద్రాచలం చెకోపోస్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనంపై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 7.370 కిలోల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించి వారిని విచారించగా ఒడిస్సా నుంచి నర్సంపేటకు గంజాయి తీసుకువెళుతున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన నోముల హరిప్రసాద్, గడ్డం వంశి, జక్కుల అజయ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఒక ద్విచక్రవాహనం, ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను భద్రాచలం పోలీసు స్టేషన్లో అప్పగించినట్లు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.5 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో రమేష్, కరీమ్, సుధీర్, వెంకటేశ్వర్లు, వీరబాబు, ఉపేందర్ లు పాల్గొన్నారు.

# హెల్మెట్ కుటుంబానికి రక్ష... ప్రాణాలకు శ్రీ రామరక్ష

- **హెల్మెట్ లైట్ తీస్కో.. పోతే పోనీ ప్రాణాలు.!!**
- **సోకు ముఖ్యంకాదు.. సేఫ్టీ ముఖ్యమనీ.?**
- **ప్రాణాలంటే లెక్కలేదా.?**





**టేకుల ప ల్లి, జూన్2 5 , ప్రజాజ్యోతి:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వారి జీవితానకే కాదు కుటుంబానికి కూడా రక్షణ అని మానవుడా తెలుసుకో భద్రత వ్యక్తిగత, సమాజ ఆరోగ్యాన్నికాపాడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడంతో చాలా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. మద్యం తాగి వాహనం నడపడం, అలాగే లైసెన్సులు లేకుండా, డ్రైవింగ్ పై అవగాహన లేని వారు కూడా వాహనాలు నడపడం వలన కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.ఇంటి నుంచి బయల్దేరిన మనిషి.. తిరిగొచ్చేదాక ఒకటే టెన్షన్. ఎట్లొస్తడో అని. డాడీ ఏం తెస్తడో అనే ఎదురుచూపు పిల్లలది. ఇంతమంది నిరీక్షణ తర్వాత ఆ మనిషి గాయాలతో ఇంటికొస్తే ఎంత బాధైతుంది. యాక్సిడెంటైందనే ఫోన్ కాలొస్తే ఎంత భయభ్రాంతులకు గురవుతున్నాం. చేజేతులా జీవితాన్ని మనమే ఆగం చేసుకోవడమంటే ఇదే కదా, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు మన జాగ్రత్తలను చూసి యాక్సిడెంటే యాభై కిలోమీటర్లు పారిపోవాలి. యముడు మన దగ్గరికి రావాలంటే సంకోచించాలి.హెల్మెట్ లేకపోవడం వల్ల ఎందరి జీవితాలు గాల్లో కలిసిపోతున్నాయి. వీరి వలన వీరిని నమ్ముకున్న కుటుంబం రోడ్డున పడుతున్నాయి అన్న ఒక ఆలోచన కూడా లేకుండా ప్రస్తుత సమాజం, యువత ఉంటున్న తీరు ఇది. హెల్మెట్ అనేది ఎవరో చెప్తే పెట్టుకునే మొక్కుబడి కాదు విధిగా హెల్మెట్ ను ధరించి మన కుటుంబంతో సంతోషంగా నిండు నూరేళ్లు హాయిగా మనం ముఖంపై నవ్వు ఎల్లవేళలా ఉండే విధంగా జీవించాలి. హెల్మెట్ ధరించక వాహనం డ్రైవింగ్ చేయడం వలన కుటుంబంలో విషాదఛాయలే జీవితాంతం ఉంటాయి. తండ్రి ఉన్న పిల్లలకు సమాజంలో ఉన్న విలువ, తండ్రిని కోల్పోయిన తర్వాత ఆ పిల్లలకు సమాజంలో ఎక్కడ ఉంటుంది విలువ. వారి జీవితం రోడ్డున పడి బ్రతికున్నంత కాలం నరకయాతన పడుతుంటారు. 20 నుంచి 30 సంవత్సరాల యువత అధికంగా మద్యం సేవించి వాహనం నడిపితే యమలోకానికి వెళ్లాల్సిందే, మద్యం సేవించకుండా ద్విచక్ర వాహనం నడిపిన మన జాగ్రత్తలలో ఉంటే యముడు యమపాశం విసిరిన దాన్ని వెనక్కి తిప్పి పంపించే పంపించే బలం, శక్తి ఒక హెల్మెట్ కే ఉన్నది. మద్యం సేవించి వాహనం అనేటప్పుడు హెల్మెట్ పెట్టుకోపోతే దేవుడు దిగి వచ్చిన మన ప్రాణాలను గాలిలో కలిసేటప్పుడు అడ్డుకట్టను ఎవరు ఆపలేరు.ప్రతి కుటుంబానికి ద్విచక్ర వాహనాల అవసరం ఏర్పడి ఉంది. వాహనాలు ఎక్కువై ట్రాఫిక్ సమస్యలు ఎక్కువైనప్పుడు రోడ్డుపై ప్రయాణించేటపుడు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. అందుకే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, వెనుక కూర్చున్న వారుకూడా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ ధరించకపోతే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జరిమానా విధిస్తున్న మార్పు లేదు.మోటార్ వాహన చట్టంలోని పలు సెక్షన్ల ప్రకారం పోలీసులు తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నా. జరిమానాలు విధిస్తూ శిక్షలు వేస్తున్నా ప్రజల్లో భయం లేకుండా పోతోంది. వాళ్లెంత సేపూ హెల్మెట్ వాడకాన్ని ట్రాఫిక్ పోలీసులు పట్టణాల్లో, మండలాల్లో అనునిత్యం ఆపుతున్న హెల్మెట్ పెట్టుకోమని చెప్తున్న పట్టించుకోరు.ఏముంది రూ.200 జరిమానే కదా అని అనుకుంటున్నారు.ట్రాఫిక్ రూల్స్ అనేవి జరిమానాల కోసం ఆదాయం కోసం కాదు. అది ప్రజల సేఫ్టీ కోసం అని గ్రహించనంత కాలం ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. ప్రాణాలు గాల్లో కలుస్తూనే ఉంటాయి.

## మండలంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

- **కందకాలు తీయిస్తున్న రెవెన్యూ అధికారులు**



**బూర్గంపహాడ్, జూన్ 25 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలంలో అక్రమ ఇసుక రవాణాకు రెవెన్యూ అధికారులు బుధవారం అడ్డుకట్ట వేశారు. తహశీల్దార్ శిరీష ఆదేశాల మేరకు ఆర్ఐ నర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్లు సిబ్బందితో కలిసి మండల పరిధిలోని సారపాక గోదావరి బ్రిడ్జి సమీపంలో, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గొమ్మూరు, బుడ్డగూడెం, సోంపల్లి తదితర ప్రాంతాల్లో బుధవారం జేసీబీతో కందకాలు తీయించారు. ఆయా ప్రదేశాల్లో కందకాలు తీయించినా వాటిని పూడ్చివేసినట్లయితే ఇసుక అక్రమార్కుల పేర్లు, ట్రాక్టర్ నెంబర్లతో సహా కలెక్టర్కు నివేదిక పంపించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## జిహెచ్ఎస్ స్కూల్లో ఓపెన్ టెన్త్ ఇంటర్ స్టడీ సెంటర్ మంజూరు

**టేకులపల్లి,జూన్25,ప్రజాజ్యోతి:** టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ఓ పెన్ టెన్త్,ఇంటర్ స్టడీ సెంటర్ మంజూరు చేశారు. మధ్యలో బడి మానివేసిన పిల్లలు,ఇతరులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరు.వివరాలకు సహాయ కో- ఆర్డినేటర్ ఏం.మోహన్ రావు మొబైల్ నెంబర్ 9704024681ని సంప్రదించగలరు. అని జిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ తెలిపారు.

## కూతురి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన ఏఈ బుజ్జి కన్నయ్య



**టేకులపల్లి,జూన్25,ప్రజాజ్యోతి:** మండలంలోని బొమ్మనపల్లి ఏఈ పిండిపోలుబుజ్జి కన్నయ్య కూతురి పిండిపోలు అభిజ్ఞ శ్రీ పుట్టినరోజు సందర్భంగా అయిన ఎంపీడీసీఎల్ బొమ్మనపల్లి లో రక్తదానం చేశారు. ఈ రక్త దానం 35వ సారి ఇచ్చారు. ఒక సేవా సంస్థను 25 సంవత్సరాలనుండి నడుపుతూ, తన తండ్రి పేరు మీద సేవా సంస్థను నడుపుతూ రక్తదానం చేయండి అని పిలుస్తూ ముందుకు పోతున్నారు. పిల్లల పుట్టినరోజును గొప్ప పండుగగా భావిస్తూ ప్రతి సంవత్సరము 3, 4 సార్లు రక్తదానం చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.వారు పిండిపోలు రామమ్మ సేవాసంస్థ ద్వారా రక్తదానం శిబిరాలు రానున్న రోజులలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పా టు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. రక్త దాతలు టేకుల పల్లి, పాల్వంచ మండల,జిల్లా ప్రజలు సహకరించాలని ఏఈ బుజ్జి కన్నయ్య తెలిపారు.

# ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు దుష్ప్రచారం మానుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్



**భద్రాచలం టౌన్, జూన్ 25(ప్రజాజ్యోతి) :**రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో పూర్తిగా పంపిణీ చేసిన సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ మల్లిఖార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు.రైతు భరోసా ద్వారా అందుతున్న నిధులను రైతులు తమ పంటల పెట్టుబడుల కోసం వినియోగించుకొని, మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు.ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేస్తూనప్పటికీ, ఇవన్నీ కనిపించక, విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రతి పక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ రైతు సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి, దురుద్దేశంతో చేసే విమర్శలను మానుకొని, రైతులకు మేలు చేసే ఆలోచనలతో ముందుకు రావాలని హితవు పలికారు.
రైతుల సంక్షేమమే తొలి ప్రాధాన్యమని, అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గం సమిష్టిగా పనిచేస్తుందని తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏ మాత్రం మారదన్నారు.గతంలో ఎప్పుడూ జరగని విధంగా, ఇచ్చిన మాట ప్రకారం కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధుల పంపిణీ పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అమెరియా యుద్ధోన్మాదాన్ని ఖండించండి

- సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన



**భద్రాచలం టౌన్, జూన్ 25(ప్రజాజ్యోతి):**అమెరికా అండతో పాలస్తీనా, ఇరాన్లపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని తీవ్రంగా ఖండించాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ.నర్సారెడ్డి మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా ఇజ్రాయిల్ ఏకపక్షంగా పాలస్తీనా, ఇరాన్ దేశాలపై యుద్ధం చేస్తుందని ఈ యుద్ధానికి మద్దతుగా అమెరికా నిలబడటం సరైందికాదన్నారు. ఇరాన్ అణు పరీక్షలు నిర్వహిస్తోందనే నెపంతో అమెరికా కూడా యుద్ధంలో పాల్గొనడం అత్యంత హేయమైన చర్యగా విమర్శించారు. ఐక్యరాజ్యసమితి చెబుతున్నా పట్టించుకోకుండా యుద్ధం చేయడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనన్నారు. యుద్ధంతో పాలస్తీనా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆహారం దొరకకపోవడం వల్ల ఇసుక తింటున్నామని ఓ పసిపాప సోషల్ మీడియా వేదికగా పేర్కొనడం కలిచివేస్తుందన్నారు. తక్షణమే యుద్ధం ఆపాలని, చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పట్టణ కార్యదర్శి సభ్యులు వెంకటరామారావు, పారెల్లి సంతోష్ కుమార్, సీతాలక్ష్మి, నాదెళ్ల లీలావతి, జీవనజ్యోతి, రత్నం, కుంజా శ్రీనివాస్, నాగరాజు, అజయ్కుమార్, కనకశ్రీ, చాట్ల శ్రీనివాస్లు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రి అందజేత




**భద్రాచలం టౌన్, జూన్ 25(ప్రజాజ్యోతి):**రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలంఆధ్వర్యంలో బుధవారం స్థానిక నన్నపనేని హైస్కూల్ నందు రోటరీ మాండేటరీ కార్యక్రమంలో భాగంగా, పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దారా బాలాజీరావు , సెక్రెటరీ విద్యాసాగర్ పాస్ట్ ప్రెసిడెంట్ వీరయ్య బాబు, యశోద రామచంద్రరావు ,మహమ్మద్ రఫీ అదేవిధంగా ప్రెసిడెంట్ నామని షేక్ అజీమ్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలు , సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కార్యక్రమానికి డోనర్ గా వ్యవహరించిన రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ శ్మహమ్మద్ రఫీకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# భద్రాద్రిలో యువకుల మధ్య ఘర్షణ

- సంఘటనా స్థలంలో యువకుడు మృతి



**భద్రాచలం, జూన్ 25,ప్రజాజ్యోతి :**ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఘర్షణకు నిండుప్రాణం బలైంది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... భద్రాచలం పట్టణంలోని ముదిరాజ్ బజార్ చెందిన మనోజ్ అలియాస్ కాసులు(18) రోజువారీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో తన ద్విచక్రవాహనంపై కోదండ రామాలయం సమీపంలో తిరుమల రెసిడెన్సీ వైపు వెళుతున్నాడు. ఈ క్రమంలో కూల్ డ్రింక్స్ తో వెళుతున్న ట్రాలీలో ఓ యువకుడు కూడా అటుగా వెళుతున్నాడు. ఈ క్రమంలో మనోజ్, ట్రాలీలో ఉన్న యువకుడు తిట్టుకున్నారు. మనోజ్ ట్రాలీ కంటే ముందు వెళ్లి అక్కడ బైక్ను ఆపి వెళుతున్న ట్రాలీ సైడ్ నుంచి అతన్ని కొట్టేందుకు ఎక్కే ప్రయత్నం చేశాడు. అదే సమయంలో అందులో ఉన్న యువకుడు మనోజ్ ను చేతులతో కిందకు తోశాడు. ఈ క్రమంలో మనోజ్ ట్రాలీ టైరు కిందపడటంతో అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు. ఇదిలా ఉండగా వీరి ఇద్దరి మధ్య గతంలో గొడవలు కారణంగానే ఈ సంఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అలాగే ఇటీవల భద్రాచలంలోని ఏఎస్సార్ కాలనీలో ఓ యువకుడి హత్య కూడా ఘర్షణ కారణంగానే జరిగిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మండలంలో ఎమ్మెల్యే పర్యటన

- రూ.1.43కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం



**బూర్గంపహాడ్, జూన్ 25(ప్రజా జ్యోతి) :**బూర్గంపహాడ్ మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని ఇరవెండి, మోతే గ్రామాల్లో రూ.1.43కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన అధికారులతో కలిసి ప్రారంభించారు. ఇరవెండిలో సీసీ రోడ్లు ప్రారంభించి ఇందిరమ్మ గృహనిర్మాణానికి పనులు ప్రారంభించారు. అనంతరం మోతేలోని బీటీ, సీసీ రోడ్లను ప్రారంభించి సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రతిఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శిరీష, ఎంపీడీవో జమలారెడ్డి, పీఆర్ డీఈ పొదెం వీరయ్య, కార్యదర్శులు, మాజీ సొసైటీ అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఇంగువ రమేష్, భజన సతీష్, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**బూర్గంపహాడ్, జూన్ 25(ప్రజా జ్యోతి) :**ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని సారపాక గాంధీనగర్ లో బుధవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాంధీనగర్ కు చెందిన వట్టం కార్తీక్(26) ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో మనస్థాపానికి గురైన కార్తీక్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సమాచారం అందుకున్న ఎస్సై రాజేష్, నాగభిక్షంలు సంఘటనా స్థలానికి చేరుకుని ఆత్మహత్యకు గల కారణాలను అడిగితెలుసుకున్నారు. మృతునికి భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని తల్లి వట్టం కవిత ఫిర్యాదు మేరకు ఎస్సై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ పాటుపడాలి

- ఎస్సై నాగభిక్షం

**బూర్గంపహాడ్, జూన్ 25(ప్రజా జ్యోతి) :**మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని బూర్గంపహాడ్ ఎస్సై నాగభిక్షం అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలు, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరపున నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశ నుంచే చదువు, క్రీడలపై ఆసక్తి చూపి భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. మండలంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయించినట్లయితే సమాచారం పోలీసులకు అందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుగులోత్ చిన్యా, అధ్యాపకులు నాగేశ్వరరావు, ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేను సైతం ...!







భద్రాచలం ,జూన్ 25,(ప్రజాజ్యోతి :భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా యువ ఐఏఎస్ ఆఫీసర్ బి.రాహుల్ 2024 జూన్ 25న బాధ్యతలు చేపట్టారు. చూడటానికి వయస్సులో చిన్నవాడైన బహు మేధావి. ప్రతీ పని ప్రణాళి కలతోనే ముందడుగు వేశారు.తత్ఫలితంగా సత్ఫలితాలు సాధించారు. మన్యానికి రాహుల్ రాక ఏజెన్సీకి మహర్దశ పట్టిందని చెప్పవచ్చు . గిరిజన ప్రగతి విద్యతోనే సాధ్యమ వుతుందని విశ్వసించారు. అందుకే తన ఏడాది పాలనలో విద్య పైన ప్రధాన దృష్టి సాధించారు. విద్యాభివృద్ధికి కంకణ బద్ధులై అనేక విప్లవాత్మక విద్యా సంస్కరణలు తీసుకొచ్చారు. ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, ప్రీ మెట్రిక్ హాస్టల్స్, జిపిఎస్ పాఠశాలలో ఇలా దాదాపు 348 విద్యాసంస్థల్లో చదువుతున్న దాదాపు 30,854 మంది బాల బాలికల విద్యా ప్రగతికి తనదైన శైలిలో పావులు కదిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 32 గిరిజన గురుకుల విద్యాలయాలలో విద్యనభ్యసిస్తున్న దాదాపు 12,897 మంది విద్యార్థినీ, విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశల పాటుపడ్డారు. ప్రాథమిక దశలో సరైన పునాది పడితే అది ప్రగతికి దోహదపడుతుందని విశ్వసించిన పిఓ రాహుల్ ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థుల నైపుణ్యం పెంపుదలకు ఉద్దీపకం వర్క్ బుక్కులను అందుబాటులోకి తీసుకొచ్చారు. పిల్లలకు కష్టంగా ఉండే గణితము, ఆంగ్లం తదితర సబ్జెక్టులలో నిష్ణాతుల చేత వర్క్ బుక్కులను తయారు చేపించి గిరి బిడ్డలకు పటిష్టమైన విద్యను అందిస్తున్నారు. పిఓ చర్యలతో నేడు గిరి పిల్లలు వేదిక్ మాథ్స్ మరియు ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించు కుంటున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రతి పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో ఈ ఏడాది టెన్త్ ఫలితాల్లో దాదాపు 26 స్కూళ్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించటం గమనార్హం. టెన్త్ బాల బాలికలకు స్పెషల్ మెనూ, గ్రాఫ్, మ్యాప్ పాయింటింగ్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, మెటల్ స్కేళ్ళు, ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్ తదితర అత్యవసరాలను అందించి టెన్త్ పిల్లలను ఎంతగానో ప్రోత్సహించటం జరిగింది. దీంతో సత్ఫలితాలు సాధించటం విశేషం. ఐటీడీఏ స్థాయిలో పదవ తరగతి బాల బాలికలకు ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష 2025 నిర్వహించి ప్రత్యేక ప్రోత్సాహం అందించటం జరిగింది. తరచూ విద్యా సంస్థలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆయా విద్యా సంస్థల నిర్వాహకులను అలర్ట్ చేయడం జరిగింది. పాఠశాలల తనిఖీ సందర్భంలో స్వయంగా పిల్లలకు పాఠాలు బోధించి, తగు మెలకువలు చూపించి వారిని ప్రోత్సహించిన సందర్భాలు కోకొల్లలు. విద్య సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. మరమ్మత్తుల పనులకు ఒక్కో విద్యాసంస్థకు రూ.40 వేల చొప్పున రూ. 6,22,030 నిధులను వెచ్చించి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. గిరిజన పిల్లలు చదువులోనే కాకుండా ఆటపాటల్లో రాణించేలా పిఓ రాహుల్ తనదైన శైలిలో చర్యలు తీసుకున్నారు. విద్యాసంస్థల్లో క్రీడా స్థలాలను గుర్తించి పిల్లలకు క్రీడ తర్ఫీద్ ఇప్పించారు. రూ.25 లక్షలతో క్రీడా పరికరాలు కొనుగోలు చేసి విద్యాసంస్థల్లో అందుబాటులో ఉంచారు. ఉట్నూర్ నందు 2024-25 సంవత్సరంలో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీల్లో భద్రాచలం ఐటిడిఏ జోన్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించటం గమనార్హం. గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య పై అవగాహన పెంపొందించేందుకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ను ప్రారంభించి అమలు చేశారు. ఈ ప్రోగ్రాం నచ్చిన గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ అన్ని గిరిజన విద్యా సంస్థల్లో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలకు ఉప క్రమించటం పిఓ రాహుల్ సక్సెస్ విద్యాసంస్కరణలకు నిలు వుటద్దంగా చెప్పవచ్చు. ఐఐటి, ఎన్ఐటి, ఎంబీబీఎస్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, లా, పాలిటెక్నిక్ తదితర కోర్సుల్లో సీట్లు సాధించిన గిరిజన పిల్లలకు ఐటీడీఏ తరపున ఆర్థిక సహకారం, లాప్టాప్ లు అందించి తగు ప్రోత్సాహం ఇవ్వటం జరిగింది. క్రీడల్లో మెరుగైన ప్రతిభ చాటిన వారికి కూడా ఆర్థిక సహకారం చేశారు.

## ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక కృషి ...

గిరి బిడ్డలకు విద్య అవకాశాలకు పెద్ద పీట వేయటమే కాకుండా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం పిఓ రాహుల్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సంపాదించి జీవనోపాధిపెంపొం దించుకోవడానికి గిరిజన యువతకు వివిధ ఉద్యోగ,ఉపాధి కోర్సులలో శిక్షణ అందించి వారికి తోడ్పడుతున్నారు. బి.టి.పి.ఎస్, ఐటిసి, జెన్కో ప్రతినిధులతో మాట్లాడి గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేశారు.డీఎస్సీ,నీట్,పోలీస్,ఎస్ఐ వివిధ గ్రూప్ పరీక్షలకలో నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ప్రత్యేక నిష్ణాతులచే కోచింగ్ ఇప్పిస్తున్నారు. భద్రాచలం పట్టణంలో గ్రంథా లయానికి 25 లక్షల రూపాయల ఖర్చుతో రీడింగ్ రూమ్ నిర్మాణం చేపట్టారు. నిరుద్యోగులకు గ్రంథాలయం ఎంతగానో సౌకర్యంగా మారింది. గిరిజన యువత శిక్షణ కేంద్రంలో కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ కోర్సులో 35 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 34 మందికి ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించడం జరిగింది. ఐటీసీ ప్రదం ద్వారా భద్రాచలంలో పిటీషన్ కోర్సులో 87 మందికి, బూర్గంపహాడ్లో అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ 169 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 194 మందికి ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించడం జరిగింది. స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా 654 మంది యువతకు నాక్ మరియు ఆర్ సి టి ఖమ్మం ద్వారా శిక్షణ ఇప్పించారు.

## గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకై ...

మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసముంటున్న గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ఐటీడీఏ పీవో రాహుల్ ప్రత్యేక దృష్టి సారిస్తూ వస్తున్నారు.భద్రాచలం ఏరియా ఆసుపత్రి మొదలుకొని ఏజెన్సీలో ఉన్న పీహెచ్సీలను క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తూ వైద్యులు ఎప్పుడు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టారు.మందులు, వ్యాక్సిన్లు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా కృషి చేశారు.పీహెచ్సీ ఆవరణలో గిరి జనులకు ఇబ్బందులు కలగ కుండా సిసి రోడ్లు, ఎమర్జెన్సీ ఇతర విభాగాల్లో ఆధునీకరణ పనులు,కొత్త పీహెచ్సీల నిర్మాణం, సిబ్బందిని సర్దుబాటు చేయడం, మారుమూల ప్రాంత పీహెచ్సీలకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటుకు కృషి చేశారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రమాద బీమా పథకాలు అందించడానికి కృషి చేశారు. తల్లి ఆరోగ్యం పోషకాహార కార్యక్రమం, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రసూతి సేవలు, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమం, ఆలన, ఈ సంజీవని, తెలంగాణ దయాగ్నస్టిక్, జాతీయ క్షయ నివారణ, కుష్టు వ్యాధి నిర్మూలన తదితర ప్రభుత్వ కార్యక్రమాలను భద్రాచలం ఐటీడీఏ పరిధిలో విజయవంతంగా నిర్వ హించడంలో తనవంతు పాత్ర పోషించారు

## గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పలు అభివృద్ధి పనులు ...

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పిఓ పలు అభివృద్ధి పనులను నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనముల పథకం కింద ఐటీడీఏ పరిధిలోని 1999 గ్రామ పంచాయతీ భవనములు మంజూరు కాగా, రూ. 3980.00 లక్షలతో పనులు చేపట్టడం జరిగింది. ఇప్పటికే ఇందులో 53 పనులు పూర్తికాగా, మరో 51 పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. మరో 95 పనులు పురోగతిలో ఉన్నవి. గిరిజన భవనముల పథకం కింద 7 గిరిజన భవనములకు రూ. 760.00లక్షలు మంజూరు కాగా వీటిలో ఐదు పనులు పూర్తి కాగా మరో రెండు పనులు పురోగతిలో ఉన్నాయి. గురుకుల పాఠశాల భవనముల పథకముల కింద 12 గురుకుల పాఠశాల భవనములకు రూ. 5520.00 లక్షలు మంజూ రైతే ఇందులో ఆరు పనులు పూర్తికాగా మరో ఐదు పనులు పురోగతిలో ఉన్నాయి. మరొకటి ప్రారంభ దశలో ఉంది. ఎస్ టి ఎస్ డి ఎఫ్ పథకం కింద 121 బీటీ రోడ్లు మంజూరు కాగా, రూ. 17849.00లక్షలతో పనులు చేపట్టి 32 పనులు పూర్తి చేశారు. 56 పనులు పురోగతిలో ఉండగా 33 పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. ఏ ఏ పి సి పథకం కింద 20018 ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలకు మరమ్మత్తుల కోసం రూ. 495.70 లక్షలు మంజూరు గాక పనులు చేపట్టే ప్రారం భించడం జరిగింది. ఇందులో 218 పనులు పూర్తి చేశారు

## గిరిజన మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత ..

ఎం.ఎస్.ఎం.ఈ యూనిట్ మహిళలు వారి యొక్క యూనిట్లు నడిపించుకోవడానికి రూ. 20లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారు మార్కెటింగ్ సౌకర్యం చేసు కోవడానికి అవకాశాలను కల్పించారు. దేవస్థానం, గిరిజన మ్యూజియం, ఐటిడిఏ కార్యాలయంలో షాపులు ఏర్పాటు చేయించి జీవనోపాధికి చేయూతనిచ్చారు. ఆర్టీపి పథకం కింద నిరుద్యోగ గిరిజన యువకులకు వాహనాలు అందించారు. మహిళలు పురుషులతో ఏమాత్రం తీసుకోకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా పిఓ రాహుల్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాటి అమలు దిశగా ప్రయత్నించారు

## పిసా చట్టం పకడ్బందీగా అమలు చేస్తూ ...

గిరిజన గ్రామాలలో లభిస్తున్న సహజ వనరులు గిరిజ నులకే చెందేలా పిసా చట్టం ద్వారా మత్స్య సొసైటీల ఏర్పా టు, ఇసుక ర్యాంపులు మహిళలు నిర్వహించుకునేలా అవ కాశాలు కల్పించి గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారు.

## గిరిజన రైతాంగానికి చేదోడు వాదోడుగా ...

గిరిజన రైతాంగానికి పివో రాహుల్ ఎనలేని సేవ లందించారు.గిరిజన గ్రామాలలోని రైతులు పోడు భూములలో పంటలు పండించుకునే రైతులకు సేంద్రియ పంటలపై అవగాహన కల్పించి వారికి కరెంటు బోర్లు, మోటర్లు సబ్సిడీపై అందించడానికి ప్రత్యేక కృషి చేశారు. గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా గిరిజన రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతోంది. దమ్మ పేట మండలంలోని కొండరెడ్డి గిరిజన గ్రామాలలో లెవెన్ కె.వి విద్యుత్ లైన్ ఏర్పాటు పొడిగించుటకు దాదాపు 6 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించారు. గిరిజనుల పోడు భూములలో వంద శాతం సబ్సిడీతో వ్యవసాయాన్ని ప్రోత్స హించుటకు ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం ద్వారా 2 లక్షల 10 వేల గిరిజన రైతులకు, 6 లక్షల ఎకరాలకు రూ.12,600 కోట్లతో బోర్లు, సోలార్ మోటర్ నియోజ కవర్గాల వారీగా అందించడానికి కృషి చేశారు.

## గిరిజన ప్రగతికి అడుగులు ...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో కొండ రెడ్లకు 274, ఇతర తెగల గిరిజనులకు 4,750 ఇండ్ల ప్రతిపాదనలకు గ్రామాల వారీగా సర్వే నిర్వహించుటకు కృషి చేశారు. ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక సహాయం అందజేశారు.ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర వైద్య సేవల కొరకు దారిద్రరేఖకు దిగువ ఉన్న గిరిజన కుటుంబాలలో 26 మందికి తక్షణ సహాయం కొరకు రూ.6.20 లక్షలు మంజూరుకు కృషి చేశారు. దమ్మపేట మండలం పూసుకుంట, గోగులపూడి కొండ రెడ్ల గిరి జనులకు 12 బోరు బావులు, 11 కేవీ ట్రాన్స్ఫార్మర్లు, 12 లక్షల 14 వేల రూపాయల వ్యయంతో విద్యుత్ సరఫరాకు, గోగులపూడి గ్రామంలో రూ.49 లక్షలతో కొండ రెడ్ల నిరుద్యోగ యువతీ యువకులకు వెదురుతో హస్తకళల శిక్షణ, అగర్బత్తి, సాంబ్రాణి కడ్డీలు తయారీ శిక్షణ, తేనెటీగ ల పెంపకం,గుబ్బల మంగమ్మ గుడి దగ్గర షాపింగ్ కాంప్లె క్స్ కై జనరేటర్ సౌకర్యం,వెదురు వస్త్రాద తయారీకి ఆధునిక యంత్రాలు అందించి వారి జీవనోపాధికి కృషి చేశారు.

## భళా ట్రైబల్ మ్యూజియం ..

అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుటకు భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో రూ.50 లక్షల రూపాయలతో మ్యూజియం ఆధునీకరణ పనులు చేపట్టి మ్యూజియంను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దటంలో సఫలీకృతులయ్యారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించి మ్యూజియం అభివృద్ధికి రూ. 1 కోటి మంజూరుకు కృషి చేశారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం గిరిజన సంస్కృతి సాంప్రదాయాల పరి రక్షణకు పెద్దపీట వేసింది. కోయ, నాయకపోడు, లంబాడా, కొండ రెడ్లకు చెందిన గిరిజన సంస్కృతి ఇక్కడ పరిరక్షించ బడుతోంది. గిరిజన సాంప్రదాయ వెదురు ఇల్లులు, మట్టి ఇల్లులు, మంచె, సెల్ఫ్ పాయింట్లు, పిల్లల బోటింగ్,,బాక్స్ క్రికెట్, పిల్లల ఆట స్థలం, విలువిద్య,ఇసుక వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్ట్, గిరిజన సంస్కృతి చిత్రాలు ఏర్పాటు చేయడంతో అవి యాత్రికులను ఎంతగానో ఆక ట్టుకుంటున్నాయి. అంతేకాకుండా గిరిజన ఆహార వంటకాలను ఇక్కడ అందుబాటులో ఉంచటంతో యాత్రికులు ఆస్వాదిస్తున్నారు. నిత్యం వేలాదిమంది వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులు ట్రైబల్ మ్యూజియం సంద ర్శిస్తున్నారు. విహార విజ్ఞాన యాత్రస్థలంగా ఈ మ్యూజియం భాసిల్లుతోంది.గిరిజనుల కోయ భాష అంతరించిపోకుండా నేటితరం గిరిజన యువతి యువకులకు తెలియజేయడానికి ప్రతి ఆహ్వాన పత్రాలు, కోయ భాష తెలుగు లిపితో ముద్రించి వాటి పరిరక్షణకు కృషి చేశారు. భద్రాచలంలో నిర్వహించిన ముక్కోటి, శ్రీరామనవమి వేడుకల విజయవంతానికి తన వంతు కృషి చేశారు.ప్రతి గిరిజన కుటుంబాలతో ఇంటి సభ్యుడిల వారితో కలిసి మెలిసి గిరిజన జాతరలు, భూమి పండుగలు,ఏరువాక పండుగలో పాల్గొంటూ వారి ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ ఐటీడీఏ పీవో రాహుల్ వారిలో ఉత్సాహాన్నినింపుతున్నారు.మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్ గా పని చేసిన కాలంలో పెద్దపల్లి ఎంపీ ఎలక్షన్లో బెల్లంపల్లి కాన్స్టెన్సీ రిటర్నింగ్ అధికారిగా ఉత్తమ సేవలందించినందుకు గాను తెలంగాణ ప్రభుత్వం తరపున గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ రిటర్నింగ్ అధికారిగా ప్రత్యేక అవార్డు అందుకున్నారు.